# జలగ

'ఒసే! దౌర్భాగ్యం.... ఎక్కడ చచ్చేవే! నువ్విచ్చింది కాఫీయా... లేక వాయుకాటు నీళ్లా! కాస్త పంచదార దీంట్లో తగలెయ్యి..." మేఘంలా గర్జించేడు జలగశాస్త్రి.

లోపల్నుంచి నిమ్మళంగా నడుస్తూ వచ్చింది జలగశాస్త్రి అర్ధాంగి సౌభాగ్యం.

"ఏవిటా గావు కేకలు.... అరప మీద వాళ్లా.... మెల్లగా పిలవకూడదు." అర్చిందామె.

"నేను గట్టిగా నిన్ను పిలుస్తే నీకు గావు కేకలా వినబడ్తాయ్! అదృరే! ఆ కాఫీ తీస్కొని వెళ్లి అందులో కాస్త పంచదార తగలెయ్యి- వేగంగా తీస్కురా..." కాఫీ గ్లాసును ఆమెకు అందిస్తూ అన్నాడు జలగశాస్త్రి.

"ఊఁ. మీకొక్కరికే కాఫీలోకి పంచదార నెలకి కేజి అవుతోంది" విసుక్కుంటూ వంటింట్లోకి దారి తీసింది సౌభాగ్యం.

ఉసూరమంటూ పడక్కుర్చీలో కూలబడ్డాడు జలగశాస్త్రి.

*　　*　　*

జలగశాస్త్రి, అంటే "జనుల మంచి లక్ష్మీగణపతి-శాస్త్రి" ఆ పేరుతో అలా అతడ్ని ఎవరూ పిలవరు. అంతా జలగశాస్త్రి అనే పిలుస్తారు.

జలగశాస్త్రి... పుట్టిన నక్షత్రం ఏవిటోగాని ఆ నక్షత్ర మహాత్యం వల్ల పురిటిలోనే అతడి తల్లి పోయింది. జలగశాస్త్రి తండ్రి సోమన్నకు పౌరోహిత్యమే అతని ఆస్తి. జలగశాస్త్రి, ఆరేళ్లు వచ్చేంత వరకూ ఆటపాటల్తో గడిపేడు. చదువుకోరా అని తండ్రి పోరు పెడ్తే ఆ పోరు భరించలేక వీధిబళ్లో అయిదో క్లాసుదాకా చదువుకొని, అంతటితో చదువుకు కుంద కొట్టి గంట వాయించేడు. తండ్రి సోమన్న పౌరోహిత్యంలో మంచి దిట్ట. సంపాదించిన ఆస్తిని అభివృద్ధి చేయటం అంటే అతనికిష్టం లేదు. అతనికిష్టమైనవి ఏవంటే- మగువులు, మందు- ఆ విషయంలో చాలా డబ్బు ఖర్చు చేసేడు. పేకాట అంటే ఆయనకు ఆరో ప్రాణం- అంతే కాదు సోమన్నకు పెళ్లి మంత్రాలు ఎంత బాగా వచ్చో, అంతకు రెట్టింపుగా బూతులు కూడా వచ్చు. ఆయనకు నాల్గు ఎకరాలు భూమి, పెద్ద యిల్లు ఆస్తి. ఏదైనా పండుగ వచ్చిందంటే చాలు ఆయనిల్లు పేకాట రాయుళ్లతో నిండి పెళ్లి-వారిల్లులా వుండేది. భోగి రేపనగా 'పేకాట' యజ్ఞం మొదలై ముక్కనుముదాకా సాగేది. ఆ ఆటలో సోమన్న డబ్బును నీళ్లలా ఖర్చు చేసేవాడు. ఓసారి, జలగశాస్త్రి మేనమామకు- సోమన్నకు గొడవ అయింది సోమన్న- జలగశాస్త్రిని తీస్కొని తన వూరెళ్లిపోయాడు

*　　*　　*

మూడు సంవత్సరాలు గడిచేయ్
ఎన్నో మార్పులు జరిగేయ్!

సోమన్న వరువుకోసం పేకాట ఆడి ఆ ఆటలోనే వున్న భూమిని- ఇల్లును అమ్మేసి- బెంగతో మంచమెక్కి నెలలోపునే తనువు చాలించేడు

జలగశాస్త్రి!

సామవేదం పెళ్లి మంత్రాలు క్షుణ్ణంగా నేర్చుకున్నాడు ఆ మంత్రాల్తో పాటు అపర కర్మలకు పనికొచ్చే మంత్రాలూ నేర్చుకున్నాడు ఆ వూళ్లో పెళ్లిళ్లు చేయించే పురోహితుల రాసి పెరిగిపోయింది ఫలితంగా జలగశాస్త్రికి బేరాలు తగ్గేయ్ (ఆర్నెల్ల క్రితమే మేనమామ కూతుర్ని (సౌభాగ్యాన్ని) పెళ్లి చేస్కున్నాడు) ఆ వూళ్లో బతకటం కష్టమైపోయింది ఆ వూర్నుంచి మకాం ఎత్తేసి విశాఖపట్నానికి మార్చేడు జలగశాస్త్రి

జలగశాస్త్రి పట్నం వచ్చేక తన వద్దున్న అపర-కర్మల విద్యను ప్రవేశపెట్టేడు పెళ్లి మంత్రాలకు నీళ్లొదిలేడు అనతికాలంలోనే పేరు మాటలా వున్నా అపర కర్మల విద్య వల్ల డబ్బు ధారాళంగా రాసాగింది జలగశాస్త్రి చేతి కింద నల్గురు శిష్యులు-కం-అసిస్టెంట్లు తయారయ్యేరు లంకంత యిల్లు కాక మూడు మేడలు కట్టించేడు ఆ మేడల్ని ఎక్కువ అద్దెలకు అద్దెకు ఇచ్చేడు

జలగశాస్త్రికి ముగ్గురు కొడుకులు ముగ్గురూ ఉన్నతమైన హోదాలోనే వున్నారు పెళ్లిళ్లు అయ్యి వేరే చోట వున్నారు పెద్దబ్బాయి ఇంజనీర్ రెండో అబ్బాయి లాయర్. మూడో అబ్బాయి డాక్టర్

*　　*　　*

నాన్నా!" నెమ్మదిగా పిల్చేడు రామం

ఏరా!

నువ్వు నా మాట విని

వూఁ విని ఏం చెయ్యమంటావ్ పొడుం ఎలుస్తూ అడిగేడు జలగశాస్త్రి

ఇక ఈ అపర కర్మల వృత్తి మానెయ్యి సంపాదించిందాన్తో హాయిగ్గా రామా కృష్ణా అనుకో నాన్నా అన్నాడు జలగశాస్త్రి పెద్దబ్బాయి రామం

ఒక్క క్షణం ఏవీ అన్లేదు జలగశాస్త్రి గదిలో గడియారం శబ్దం తప్ప ఇంకేవీ శబ్దం లేదు

ఒరే రామం

ఏం నాన్నా

నా వృత్తి మీద నీకు చిన్నతనంగా వుంటే వుండొచ్చు కానీ- నాకు మాత్రం ఆ వృత్తే ఇంత వాణ్ని చేసింది ఆ వృత్తే మీకు ఈనాడు పెద్ద చదువు హోదా కల్పించింది మొన్న మీ తముడు యింటి కెళ్తే ఏవైందో తెల్సా కోపంగా అన్నాడు జలగశాస్త్రి

"అక్కడు ఏవైంది?

వాడి స్నేహితులు నన్ను చూసి ఎవరని అడిగేరు మితమ్ముణ్ని మీ తమ్ముడు యింట్లో వంట వాడని వాళ్లకి పరిచయం చేసేడు "

"నాన్నా మా పరువు కోసమైనా నువ్వు మారాలి ఆ వృత్తి వదలాలి " దృఢంగా అన్నాడు రామం

నేను మారను. ఆ వృత్తి వదలను చచ్చేంత వరకూ ఆ వృత్తి చేస్తాను మీ ఉద్యోగాలు మీకెంత గొప్పో నా వృత్తి మీద నాకు అంత గొప్ప గౌరవం వున్నాయ్- నా యింటికి బిల్లు కలక్టర్ నుంచి జిల్లా కలక్టర్ దాకా అన్ని తరగతుల వారూ వస్తారు ఒరే మన ఇంటి పేరు ఏవిట్రా జనులమంచి అంటే జనులను మంచి కోరటం నా ధర్మం నా వృత్తే నా దైవం అన్నాడు జలగశాస్త్రి

జలగశాస్త్రి తన వృత్తి విషయంలో ఖరా ఖండిగా వుంటాడు కరుగ్గా వుంటాడు మొగమాటానికి చోటివ్వడు ఓసారి ఓ ఇంట్లో పదవ రోజు చేయిస్తున్నాడు తంతు అంతా యధావిధిగా చేయించేడు 'కర్మ'కాండ పూర్తయింది

శాస్త్రిగారూ! నెమ్మదిగా పిల్చేడు ఇంటి పెద్ద పొడుం పట్టు ముక్కుకు దట్టిస్తూ ఏవిటన్నట్టుగా ఆయన వేపు చూసేడు జలగశాస్త్రి

"మీరు మాతో ముందుచెప్పినట్టుగా రేటు లేదు రెండు రెట్లు రేటు పెంచేరు కాస్త రేటు తగ్గించండి అసలే గడ్డురోజులు అన్నాడుఇంటి పెద్ద

మనం అనుకున్నట్టుగా అనుకున్నట్టు ఏవీ జరగవు బాబూ అంతా శంకరుడి దయ నువ్వు ఎక్కువ యిచ్చేవని బాధపడకు మరోసారి (కార్యక్రమంలో) తప్పకుండా రేటు తగ్గిస్తాలే పదండ్రా" అని శిష్యులను కేకేసాడు జలగశాస్త్రి

## 2

'–కాఫీ తీస్కోండి ' కాఫీ గ్లాసునందిస్తూ అంది సౌభాగ్యం

కాఫీ తాగటం పూర్తి చేసేడు జలగశాస్త్రి

"సిగతరగా కాఫీ బ్రహ్మాండగా చేసేవ్ సౌభాగ్యం " నవ్వుతూ అన్నాడు జలగశాస్త్రి

మౌనంగా కాఫీ గ్లాసునందుకొని లోపలకెళ్లి-పోయింది సౌభాగ్యం

సూర్యుడు బయట నిప్పులు చెరుగుతున్నాడు

పోలీసులు, కేసుల కోసం- ప్రభుత్వ ఉద్యోగులు పార్టీలు తెచ్చే లంచాల కోసం, స్మశానంలో పిడాల కోసం కాకులు ఎలా ఎదురు చూస్తూ వుంటాయో అలాగే జలగశాస్త్రి చావు కబురు కోసం ఎదురు చూస్తున్నాడు

. జలగశాస్త్రి చేతికి కేసు దొరికితే అంత వేగంగా పోనివ్వడు సరుకులని కొంత, గ్రహశాంతులని కొంత, గోదానం అని సువర్ణ దానం అని లెక్కలకు, వడ్డీలు చక్ర వడ్డీలు కట్టి మధ్య తరగతి వాళ్ల దగ్గర వెయ్యిలోపు, ధనవంతులు

అయితే వెయ్యిపైన వసూలు చేస్తాడు

జలగ నీట్లో వుంటుంది నీట్లో దిగిన మనిషిని పట్టి నిర్దాక్షిణ్యంగా రక్తం పీలుస్తుంది జలగకు ఉన్నవాడు లేనివాడు అనే తేడాలు వుండవు

అలాగే మన జలగశాస్త్రీనూ!

ఆ కారణాన- అతణ్ణి ఆ వూళ్లో అంతా జనుల మంచి లక్ష్మీగణపతిశాస్త్రి అని పిలువరు

జలగశాస్త్రి అనే పిలుస్తారు- అయ్యా/అమ్మా అదీ సంగతి

*           *           *

గురువుగారూ గురువుగారూ

వగర్చుకుంటూ లోపలకొచ్చేడు జలగశాస్త్రి ప్రియ శిష్యుడు యాజులు

ఏరా! ఎక్కడకెళ్లేవ్

"మీరు భోంచేసేరా!

నేల మీద చతికలపడుతూ అడిగేడు యాజులు

నీ మొహం కాల్చా! ఉదయం నుంచి కేసులు లేక నే చస్తుంటే భోంచేస్వా అంటావా అట్లవెధవ" అర్చేడు జలగశాస్త్రి

అది కాదండీ గంట క్రితం ఓ కేసు తగిలింది

గంట క్రితం కేసు వస్తే ఇప్పుడా రావటం బుద్ధి లేదూ "

గంట క్రితం నేను అరోమాలో టిఫిన్ కాఫీ పూర్తి చేసి పేవ్‌మెంట్ మీద కూర్చున్న నాతోపాటు చంటిగాడు మెల్లి శంకరం శర్మా వున్నారు మాక్కొంచెం ఎడంగా సొట్ట పంతులు- శిష్యులు వున్నారు అంతలో ఆటోలో ఓ ఆయన వచ్చేడు అయిన,పింతల్లి పోయిందట పది రోజులు తంతు యధావిధిగా చేయాలట ఖర్చు ఎంత అవుతుందని అడిగేడు సొట్టపంతులు నోటిన లెక్కలు కట్టి వెయ్యి నూట పదహార్లు అవుతుందన్నాడు నేను ఆయన్తో ఎనిమిది వందలకు చేయిస్తానన్నాను ఆయన ఒప్పుకొని మన వాళ్లని ఆటోలో తీస్కు-పోయేడు ఆగి వూపిరి తీస్కున్నాడు యాజులు-

అఘోరిచేవ్! అప్రాశ్చపు వెదవ! కేసు దగ్గర ఎడ్వాన్సు పుచ్చుకోకుండా వాళ్లని ఎలాపంపేవురా! నీకెన్నిసార్లు చెప్పినా ఇంతే! అర్చేడు జలగశాస్త్రి

అది కాదండీ- కేసుల్లు వస్తే ఆ సొట్ట పంతులు గెద్దలా తన్నుకుపోతున్నాడు అందుకే వాడన్న రేటుకు నేను తగ్గించి కేసు రైట్ చేసేను సరుకులకని చెప్పి ఆయన దగ్గర రెండొందలు వడికేను. మీరు బయల్దేరడీ అన్నాడు యాజులు

ఒసే! సౌభాగ్యం కేసు వచ్చింది నే వెళ్తున్నా తలుపు వేస్కో అన్నాడు జలగశాస్త్రి

## 3

లాభం లేదమ్మా ఈ జబ్బు ముదిరిపోయింది ఇక మీ ఆయన్ని మందులు బతికించవ్! బతకడు మీ వాళ్లకి కబురు చేయండి విచారంగా అన్నాడు డాక్టర్

మంచమ్మీద నీర్సంగా పడుకొని వున్నాడు జలగశాస్త్రి

ఈమధ్య 'జలగశాస్త్రి కేసులు మీద కేసులు ఒప్పుకొని డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసేడు

పూర్వం- అంటే

జలగశాస్త్రి పెళ్లిళ్లు చేయించే రోజుల్లో! పందిట్లో పెళ్లి మంటపం పీట మీద కూర్చుని మంత్రాలు చదువుతూ వుంటే, ఆయన నోట్లోంచొచ్చే మంత్రాలు శ్రావ్యంగా- మధురంగా- సంగీతంలా వుండేది అందమైన మొహంలో వింత తేజస్సు కన్పించేది

కానీ!

ఈనాడు

**అపర కర్మలు చేపట్టేక, అతగాడిలో ఆ మొహంలో ఆ నాటి తేజస్సు పోయి- ప్రేత కళ ఆవరించింది గొంతులో శ్రావ్యత పోయింది గట్టిగా అరుస్తున్నట్టుగా మంత్రాలు చదువుతూ వుంటే శ్మశానంలో పిండాల కోసం వచ్చే కాకులు అతడి అరుపులకు బెదరి 'జలగశాస్త్రి వున్నంత వరకూ స్మశానంలోకి వచ్చేవి కావు**

**ఎప్పుడూ ధారాళంగా గట్టిగా పలికే జలగశాస్త్రి గొంతు మూగబోయింది డాక్టర్లు అతనికి "త్రోట్ కేన్సర్" అని నిర్ధారణ చేసేరు**

**అతడి పరిస్థితి రోజు రోజుకు క్షీణించసాగింది**

*           *           *


పాపం ఎంతమందికో కర్మలు చేయించాడు ఈయన కర్మకే ఎవ్వరూ రాలేదు" నెత్తి మీద పైను పంచ సర్దుకుంటూ అంది ఒక బామ్మగారు

జలగశాస్త్రి కొడుకులు, కోడళ్లు వచ్చేరు ఏడుస్తున్న అత్తగార్ని ఓదార్చసాగేరు

ఏమైంది రామ్మూర్తి యాజులు వస్తున్నాడా? ఆత్రంగా అడిగేడు రామం

వెయ్యిరూపాయలు ఇస్తే కాని కర్మ చేయించడానికి రానన్నాడు విచారంగా అన్నాడు మూర్తి.

అదేమిట్రా వాడు మన నాన్న దగ్గర విద్య నేర్చుకున్నాడు ఎంతో వృద్ధిలోకొచ్చేడు **అలా**



అంటాడా?" అన్నాడు రామం.

"వాడే కాదు మిగిలిన బ్రాహ్మలు నాన్నని నా మొహం మీదే తిట్టేరు . సొట్ట వంతులు ఏంవన్నాడో తెల్సునా "

* * *

"బాబూ మీ నాన్న బ్రతికున్నంత కాలం దుర్మార్గంగా ప్రవర్తించేడు కేసుల దగ్గర్నుంచి ఎడ్వాన్సు ముడితేనే కర్మ మొదలెట్టేవాడు ఈ యాజులుగారు మీ నాన్న దగ్గర విద్య నేర్చుకొని గొడ్డులా చాకిరీ చేసేవాడు వీడి తండ్రి పోయినప్పుడు వీడి చేతిలో ఎర్రని ఏగానీ లేదు

"గురువుగారూ . నా చేతిలో ఎర్రని ఏగాని లేదు మీరే నన్ని గండం నుంచి గట్టెక్కించాలి. దీనికి అయ్యే ఖర్చు ముందు వచ్చే కేసుల్లో తీసుకోండి" అని యాజులు గోలపెట్టే-

"ఒరే! యాజులు డబ్బు అప్పు చేసి మీ నాన్నకు కర్మ చేయరా నీ తండ్రి ఋణం తీర్చుకోరా అతని ఆత్మకు శాంతి కల్గించు " అన్నాడు మీ నాన్న

"మేం అంతా మీ నాన్నకు చెప్పేం విన్లేదు అప్పుడు మా వాళ్ళు చందాలేస్కుని యాజులుగాడి తండ్రిని బూడిద చేసేం." అన్నాడు సొట్ట వంతులు

* * *

"బాబూ వున్న నాల్గు రోజులూ నల్గురితోనూ మంచిగా వుంటే, పోయినప్పుడు నల్గురూ సాయ-

# అర్హతలు

బొటనవేలు
బూకరింపు
బుర్రమీసం
ఖాళీ హస్తం
కాళ్ళు పట్టడం
ఊద్చి తన్నడం
పై అర్హతలుంటే
మా దేశంలో జరిగే ఎన్నికల్లో
నిలబడొచ్చు'

—మోదు రాజేశ్వరరావు (కుసుమ)

## జలగ

వడ్డా_రు " అన్నాడొక బంధువు.

"మీ నాన్న చేసే పనులు అయన మొహం మీద అన్లేక కొందరు వెనకాతలే తిట్టుకొనేవారు.. ఇప్పుడు బాహాటంగా తిట్టుకుంటున్నారు.." అన్నాడొక ఆసామి

జలగశాస్త్రిని వరండా మీదకు చేర్చేరు

జలగశాస్త్రి గదిలో మంచం కింద ఓ కవరు పడి వుంది ఆ కవరును రామం భార్య చూసింది భర్త చేతికిచ్చింది

ఏంవండీ. వీలునామా రాసేరా?" ఆత్రంగా అడిగింది రామం భార్య

రామం కవరు విప్పేడు అందులో ఓ కాగితం, కొన్ని వంద రూపాయల నోట్లు ఇంకా చిల్లర నోట్లు వున్నాయ్ రామం ఉత్తరం చదివేడు

"ఏంవిటండీ కాగితం " అంది రామం భార్య రామం బయటకు వెళ్ళి తమ్ముళ్ళను, తల్లిని, మరదళ్ళను పిల్చి ఉత్తరం చదవసాగేడు అంతా వినసాగేరు

అబ్బాయిలూ !

నా వృత్తి మీద నాకు ప్రేమ, నమ్మకం వుంది నేను వృత్తిలో కరుగ్గా కర్కశంగా వుండేవాడిని అలాగే బధువులకు, మా వృత్తి వాళ్ళకు చెడ్డ అయ్యేను వాళ్ళకే కాదు- మీకు, మీ అమ్మకు చెడ్డ అయ్యేను నేను చచ్చేక నన్ను సాగనంపడానికి కర్మ చేయిండానికి ఎవరూ అంత సులువుగా రారు నా 'కర్మకు' మీరు డబ్బు ఖర్చు చేయరు మీ అర్హన మీది అందుకే యీ కవర్లో నా కర్మకాండ కోసం డబ్బు వుంచుతున్నా యిందులో ఏమైనా మిగుల్తే, ఆ రోజు తిండి లేని వాళ్ళకు దానం చేయండి

—మీనాన్న

"ఒరే మూర్తీ ఆ డబ్బు తీస్కుని వేగంగా యాజులు దగ్గరకెళ్ళి మనుమ్యలను- సామానుల్తో వేగంగా రమ్మను మీ నాన్నను సాగనంపాలి " ఏడుస్తూ అది సౌభాగ్యం కాదు కాదు దౌర్భాగ్యం


# సినీతార

సినీతార సీరియల్ నెం. 1

(జరిగిన కథ. కాంతమ్మ సినిమాల్లో చేరడానికి మద్రాసు వచ్చింది పేరు లేఖగా మార్చుకుంది ఓ నిర్మాత వస్తాడు వచ్చి కలవమన్నాడు)

ఆ నిర్మాతది చాలా పెద్దయిల్లు ఓ డజను ఖరీదైన కార్లున్నాయి కాంపౌండ్ లో.

మమ్మల్ని చూస్తూనే "రండి! రండి " అంటూ ఆహ్వానించాడు. కూల్ డ్రింక్స్ గూడా ఇచ్చాడు

"చూడండి మీరు మీ అమ్మాయిని సినిమాల్లో చేర్చడానికి తెచ్చుకున్న డబ్బు అయిపోయింది ఇది మామూలే సినిమా తారలైన ప్రతివారి జీవితం లోనూ ఈ సంఘటన జరిగే ఉంటుంది అందుకే



నేను చెప్పేది శ్రద్ధగా వినండి నేచెప్పినట్టు వింటే రోజుకి వెయ్యిరూపాయలు సంపాదించవచ్చు పైగా మీరు ఎవరెవరిని కలుసుకోవాలో వారందర్నీ ఈ విధంగా ఇంకా సులభంగా కలుసుకోవచ్చుగూడా" అన్నాడు రామయ్య

"అయ్యయ్యో! మేం అలాంటి వాళ్ళం కామండీ! పైగా అమ్మాయి మరీ చిన్నపిల్ల" అంది అమ్మ.

"చిన్నపిల్లయితే మరీ మంచిది కాస్త ఎక్కువ డబ్బురగవచ్చు" అన్నాడు రామయ్య మరింత ఉత్సాహంగా.

నేను మౌనంగా లేచి బయటికి నడిచాను

"చూడమ్మా! ఇంటికెళ్ళి బాగా ఆలోచించు ప్రస్తుతం మీ అమ్మాయి సంగతలావుంచు నువ్వు కూడా అందంగానే ఉన్నావు. నువ్వైనా బాగానే సంపాదించవచ్చు" అన్నాడు రామయ్య అమ్మని చూసి వెకిలిగా నవ్వుతూ.

(ఇంకా వుంది)

పాలపొంగా పొందనుకున్న తారల జీవితాల్లో కూడా ఎన్నో భావాలు, కథలూ వున్నాయి. సినీ జీవితాలకు
అద్దం పట్టే చిత్రం లావణ్య ఆర్ట్స్ పిక్చర్స్ వారి "సినీతార" కె.జి. జార్జ్ దర్శకత్వంలో పద్మారెడ్డి శివకుమార్
నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపి రచన చేయగా, వి.ఎస్.వి. నరసింహారావు సమర్పిస్తున్నారు.